జోనల్ కమిషనర్‌ను కలిసిన కార్పొరేటర్

జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్‌ను కలిసి వినతి పత్రం ఇస్తున్న కార్పొరేటర్ శ్రీవాణి.

రామంతాపూర్,జనవరి 29: రామంతాపూర్ భగాయత్ కాలనీలో బాలకృష్ణానగర్‌లో అంబేద్కర్ విగ్రహానికి ప్రొటోకాల్ ప్రకారం ప్రతి జయంతి, వర్ధంతి కార్యక్రమానికి పూలమాలతో అలంకరించాలని కోరుతూ బుధవారం జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్‌ను కార్పొరేటర్ బండారు శ్రీవాణి కలిసి వినతి పత్రం సమర్పించారు. అందుకు చర్యలు చేపడుతామని జోనల్ కమిషనర్ హామీ ఇచ్చినట్లు కార్పొరేటర్ తెలిపారు. అదే విధంగా రామంతాపూర్ డివిజన్‌లో పెండింగ్ పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవడంతోపాటు అభివృద్ధికి అన్ని విధాలుగా సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు స్వామి,నాగేశ్,రాంచందర్,రాములు,రాములు తదితరులు పాల్గొన్నారు.

నిరుపయోగ వస్తువులను ఆర్ఆర్ఆర్ కేంద్రాలకు తరలించండి

సైనిక్‌పురి ఆర్ఆర్ఆర్ కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా జర్కిన్‌ను వేరొకరికి అందజేస్తున్న కాప్రా సర్కిల్ డీసీ జగన్

కాప్రా, జనవరి 29: ఇండ్లలో నిరుపయోగంగా ఉండే వస్తువులను ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసే 'త్రిపుల్ ఆర్' (ఆర్ఆర్ఆర్) కేంద్రాలకు తరలించాలని జీహెచ్ఎంసీ కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్ సూచించారు. బుధవారం కాప్రాడివిజన్ సైనిక్‌పురి షాపింగ్ సెంటర్ ఆవరణలో స్వచ్ఛభారత్, స్వచ్ఛ సర్వేక్షణ్ 2025లో భాగంగా'త్రిపుల్ ఆర్'(ఆర్ఆర్ఆర్-రెడ్యూస్, రియూస్, రిసైకిల్) కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సైనిక్‌పురి త్రిపుల్ఆర్ కేంద్రంలో పరిసర కాలనీలవారి నుంచి సేకరించిన నిరుపయోగవస్తువులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ మిషన్ విభాగం నుంచి డాక్టర్ శంకర్, జయశ్రీ, యశశ్రీ,నరేష్, కాప్రా సర్కిల్ శానిటరీ సూపర్ వైజర్ సుదర్శన్, రామకృష్ణ, శ్రీనివాస్, కృష్ణ, వసంత, మంజుల, సుజాత, లక్ష్మి, శిరీషా, అంజలి, ప్రసాద్, భాగ్యలక్ష్మి ,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపై వ్యాపారాలు నిర్వహించొద్దు

వీధి వ్యాపారులకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఏసీపీ వెంకట్ రెడ్డి

మేడ్చల్, జనవరి 29: ప్రధాన రహదారుల్లో వ్యాపారాలు నిర్వహించి, ట్రాఫిక్‌కు ఇబ్బంది కల్గించవద్దని ట్రాఫిక్ సీఐ వెంకట్ రెడ్డి వీధి వ్యాపారులకు సూచించారు. మేడ్చల్ పట్టణంలోని మార్కెట్ చౌరస్తాలో ఆయన వీధి వ్యాపారులకు అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడ్చల్‌లో రోజు రోజుకు జనాభా పెరగడంతో రద్దీ పెరిగిపోతుందన్నారు. ప్రధానంగా జాతీయ రహదారి, మార్కెట్ రోడ్డు, గ్రంథాలయానికి వెళ్లే రోడ్లలో ట్రాఫిక్ తీవ్రంగా స్తంభిస్తుందని తెలిపారు. అంతేగాకుండా ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని తెలిపారు. మున్సిపాలిటీ తమకు కేటాయించిన స్థలంలో ఎవరికి ఇబ్బంది కల్గించకుండా వ్యాపారాలు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ హనుమాన్ గౌడ్, ఎస్సై పరశురాం, మాజీ కౌన్సిలర్ స్వామి యాదవ్ పాల్గొన్నారు.

మన్నె సుబ్రహ్మణ్యంకు ఘన నివాళి

రక్తదానం చేసిన మన్నె మిత్రమండలి సభ్యుడు వాసుకు సర్టిఫికెట్‌ను అందజేస్తున్న మన్నె సుబ్రహ్మణ్యం కుమారుడు నాగఫణీంద్ర

కాప్రా, జనవరి 29: ప్రముఖ పారిశ్రామికవేత్త దివంగత మన్నె సుబ్రహ్మణ్యం 56వ జయంతి వేడుకలు కుషాయిగూడ పారిశ్రామికవాడలో బుధవారం ఘనంగా నిర్వహించారు. మన్నె సుబ్రహ్మణ్యం చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళుర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో యువకులు పాల్గొని రక్తదానం చేశారు. అనంతరం సహపంక్తిభోజనం నిర్వహించారు. రక్తదానం చేసిన యువకులకు మన్నె సుబ్రహ్మణ్యం కుమారుడు మన్నె నాగఫణీంద్ర సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్తరామారావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు టీజీకే మూర్తి, మన్నె మిత్ర మండలి సభ్యులు పాపారావు, హన్మంతరెడ్డి, వాసు, నాగమురళి, వివిధపార్టీల నేతలు, అభిమానులు పాల్గొన్నారు.

ట్రాఫిక్‌పై అవగాహన సమావేశం

ఉప్పల్, జనవరి 29: రోడ్డు భద్రత కార్యక్రమాల్లో భాగంగా ఉప్పల్ రింగ్‌రోడ్డులో అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాబ్ డ్రైవర్లు, యజమానులకు ట్రాఫిక్ నియమనిబంధనలపై ఉప్పల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీమాధవి వివరించారు. ఈ మేరకు క్యాబ్ డ్రైవర్లతో కలిసి ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎస్సై చిరంజీవి, పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు ఐడీబీఐ చేయూత

శామీర్‌పేట, జనవరి 29: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు చేయూతనిచ్చేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలి ఐడీబీఐ ప్రాంతీయ కో ఆర్డినేటర్ ప్రియ అన్నారు. ఐడీబీఐ సీఎస్ఆర్ కింద శామీర్‌పేటలోని ప్రభుత్వ జడ్పీ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల్లో అందజేసిన కంప్యూటర్స్, తాగునీటి పరికరాలను బుధవారం వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఐడీబీఐ బ్యాంక్ మేనేజర్ గౌతమి, బ్యాంక్ సిబ్బంది స్వప్న, స్వరూప, కుమారి, మాధవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణు, నాయక్, స్కూల్ ఉపాధ్యాయురాలు పుష్పలత, విద్యార్థులు పాల్గొన్నారు.

బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో సోషల్ మీడియా వారియర్స్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

హైడ్రా కమిషనర్‌ను కలిసిన మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ మేకల సునీత రామయాదవ్

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి

మల్కాజిగిరి, జనవరి 29: కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను సోషల్ మీడియాలో ఎండగట్టాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి శ్రేణులకు సూచించారు. బుధవారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో సోషల్ మీడియా వారియర్స్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి విస్తృతంగా సోషల్ మీడియా ద్వారా తీసుకువెళ్లాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జారీలో జరుగుతున్న అవకతవకలను ఎత్తిచూపాలని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిపనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్డుకుంటున్న విషయాలను ప్రజలకు తెలిసేలా సోషల్ మీడియాలో వివరించాలని అన్నారు. ప్రభుత్వ వైఖరిని డివిజన్‌ల వారీగా ప్రణాళికతో ఎండగట్టాలని సోషల్ మీడియా వారియర్స్‌కు ఎమ్మెల్యే దిశ నిర్దేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, నాయకుడు రాము యాదవ్, ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హైడ్రా కమిషనర్‌ను కలిసిన ఎమ్మెల్యే

నేరేడ్‌మెట్ : మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీతా రామయాదవ్‌తో కలిసి బుధవారం చిన్నయిమార్గ్ కాలనీవాసులు హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను కలిశారు. ఇటీవల మిర్జాలగూడ చిన్నయిమార్గ్ అసోసియేషన్ ప్రతినిధులు 66ఫీట్ల మాస్టర్ ప్లాన్ ఉందని దానికి అనుగుణంగా రోడ్డు ఆక్రమణలకు పాల్పడ్డ ఇండ్లను కూల్చివేయాలని హైడ్రాను ఆశ్రయించారు. స్పందించిన హైడ్రా బృందం కొద్ది రోజుల క్రితం చిన్నయిమార్గ్‌కు వచ్చి రోడ్డు ఆక్రమణలకు గురైన ఇండ్లను గుర్తించి మార్కింగ్ చేసి వెళ్లారు. దీంతో బాధితులు బుధవారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, కార్పొరేటర్ మేకల సునీతారామయాదవ్‌తో కలిసి హైడ్రా కమిషనర్‌ను కలిశారు. తాము దశాబ్ద కాలం నుంచి ఇండ్లు నిర్మించుకొని చిన్నయి మార్గ్ ప్రాంతంలో నివాసముంటున్నామన్నారు. ముమ్మాటికి 66ఫీట్ల రోడ్డు లేదని స్పష్టంగా హైడ్రా కమిషనర్‌కు తెలిపారు. సానుకూలంగా స్పందించిన హైడ్రా కమిషనర్ త్వరలో సమావేశంఏర్పాటు చేసి వాస్తవాలను గుర్తిస్తామని చెప్పారు. ఈకార్యక్రమంలో నాయకులు మేకల రామయాదవ్, చిన్నయిమార్గ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సోషల్ మీడియా వారియర్స్‌తో ఎమ్మెల్యే మర్రి సమావేశం

మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

మల్కాజిగిరి: శ్రామికనగర్‌లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో మౌలాలి డివిజన్ శ్రామికనగర్‌లో మౌలిక వసతుల కల్పించాలని ఎమ్మెల్యేకు నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ కమ్యూనిటీహాల్‌ను నిర్మిస్తామన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు భాగ్యనందరావు, గౌస్‌బాయ్, అబ్దుల్ హమీద్, హేమంత్, శ్రీనివాస్‌రావు, మహమ్మద్ ఇస్మాయిల్, అబ్దుల్ రహమాన్, కరీం తదితరులు పాల్గొన్నారు.

పదవి లేకున్నా ప్రజాసేవలో ఉండాలి

పదవీ కాలం ముగిసిన గుండ్లపోచంపల్లి మున్సిపల్ పాలకవర్గ సభ్యులను సన్మానించిన ఎమ్మెల్యే మల్లారెడ్డి

నాయకులకు ఎమ్మెల్యే మల్లారెడ్డి ఆదేశం

మేడ్చల్ రూరల్, జనవరి 29: పదవీ కాలం ముగిసినా ఎల్లప్పుడు నాయకులు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి పాటుపడుతూ ప్రజాసేవలో ఉండాలని ఎమ్మెల్యే మల్లారెడ్డి సూచించారు. గుండ్లపోచంపల్లి మున్సిపల్ పాలకవర్గ పదవీ కాలం ముగిసినందున బుధవారం స్థానిక ఎస్ఎస్ ఫంక్షన్ హాల్‌లో వీడ్కోలు సన్మాన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా పదవీ కాలం ముగిసిన మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డితో పాటు కౌన్సిలర్లను మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌తో కలిసి ఎమ్మెల్యే సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాప్రతినిధుల పదవి కాలంలో చేసిన అభివృద్ధి, ప్రజలకు నిస్వార్థంగా అందించిన సేవలు ఎల్లవేళలా నిలిచిపోతాయని మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీశ్రీనివాస్‌రెడ్డితో పాటు పాలక వర్గ సభ్యులు ఐదు సంవత్సరాల కాలంలో మున్సిపాలిటీని అన్ని విధాల అభివృద్ధి చేసి ఆదర్శంగా మార్చారని కొనియాడారు. నగరానికి చేరువలో ఉన్న ఈ మున్సిపల్ నేడు విద్యా సంస్థలకు, కార్మిక ఉపాధికి కేరాఫ్ అడ్రస్‌గా మారిందని తెలిపారు. ప్రజలకు అవసరమగు మౌలిక వసతులు సమకూరాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ నర్సింహ్లు, మున్సిపల్ కమిషనర్ స్వామి, వైస్ చైర్మన్ ప్రభాకర్, బిజెపి జిల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

గ్యారంటీలు అమలయ్యే వరకు ఉద్యమిస్తాం

మాట్లాడుతున్న పన్నాల కొండల్ రెడ్డి.

ఘట్‌కేసర్, జనవరి29: రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలు అమలు చేసే వరకు పోరాటం చేస్తామని బీఆర్ఎస్ ఘట్‌కేసర్ మండల ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ అవుషాపూర్‌లో బుధవారం ఆయన మాట్లాడుతు ప్రభుత్వం ఎన్నికలకు ముందు, అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయటంలో విఫలమైనట్లు ఆయన తెలిపారు. పథకాలను అమలు చేయాలని కోరుతూ ఈనెల 30న జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహాలకు వినతి పత్రాలను ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమాల్లో మండల బీఆర్ఎస్ నాయకులు, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి సన్నద్ధం

సమావేశంలో మాట్లాడుతున్న నోడల్ ఆఫీసర్ కామేష్

- ప్రణాళికలు సిద్ధం చేసిన అధికారులు
- ఉప్పల్ ఎస్ఈ కార్యాలయంలో విద్యుత్ అధికారులు సమావేశం

ఉప్పల్, జనవరి 29: వేసవిలో విద్యుత్ సమస్యలు రాకుండా తగిన ప్రణాళికలు సిద్ధం చేశామని టీజీఎస్‌పీడీసీఎల్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నోడల్ ఆఫీసర్, చీఫ్ ఇంజినీర్ ఆపరేషన్స్ మేడ్చల్ జోన్ ఏ.కామేష్ అన్నారు. ఉప్పల్‌లోని సూపరింటెండెంట్ కార్యాలయంలో బుధవారం విద్యుత్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ సరఫరాలో ఓల్టేజ్, విద్యుత్ నూతన ట్రాన్స్‌ఫార్మర్లు, నూతన కనెక్షన్లు, ఇంటర్ లింకింగ్, నూతన విద్యుత్ ఉపకేంద్రాల ఏర్పాటు, ప్రత్యామ్నాయ ఫీడర్ల ఏర్పాటు, తదితర అంశాలపై చర్చించారు. విద్యుత్ సూపరిండెంట్లు బ్రహ్మం, రవికుమార్, లక్ష్మణ్‌రాజ్‌తో కలిసి వివరాలు వెల్లడించారు. విద్యుత్ సమస్యలను ఫిబ్రవరి15లోగా పూర్తిచేస్తామని, నూతనంగా 4 సబ్‌స్టేషన్లు, 762 డీటీఆర్‌ల కోసం లోకేషన్ల ప్రతిపాదనలు, 18 33 కేవీ ఇంటర్‌లింకింగ్ లైన్స్, 145 కొత్త 11 కేవీ లైన్స్, సుమారు రూ.200 కోట్లతో బౌరంపేటలో 132 కేవీ సబ్‌స్టేషన్ ఏర్పాటు, తదితర పనులు చేపట్టనున్నట్లు చెప్పారు. సమస్యల పరిష్కారానికి 1912 నెంబర్‌ను సంప్రదించాలని, డిమాండ్‌కు తగ్గ విద్యుత్ సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. వంద శాతం విద్యుత్ సమస్యలు లేకుండా చూస్తామని, సర్కిల్ కార్యాలయాల్లో కంట్రోల్ రూం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా గత ఏడాదికాలంలో లక్షా 845 నూతన విద్యుత్ కనెక్షన్లు ఇచ్చామన్నారు. రూ.540 కోట్లతో సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామని చెప్పారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి కంట్రోల్ రూం ఫోన్ నంబర్లు 9491039 018, 7382618971 ద్వారా సంప్రదించవచ్చని చెప్పారు. కార్యక్రమంలో ఉప్పల్ ఏడీఈ రవీందర్, జనప్రియ, బి.ప్రసాద్, హరికృష్ణ,ఏఈలు ఉన్నారు.

ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా గోనే హనుమంత్‌రెడ్డి

హనుమంత్‌రెడ్డికి నియామక పత్రాన్ని అందజేస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.నర్సింహారెడ్డి

శామీర్‌పేట, జనవరి 29: తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (ట్రస్మా)రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కేశవరం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ, శ్రీవిజ్ఞానభారతి హై స్కూల్ కరస్పాండెంట్ గోనేహనుమంత్‌రెడ్డి నియమితులయ్యారు.ట్రస్మా రాష్ట్ర కార్యాలయంలో బుధవారం జరిగిన ఎగ్జిక్యూటివ్ బాడీమీటింగ్‌లో ఈ మేరకు నియామక పత్రాన్ని రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.నర్సింహారెడ్డి అందజేశారు. దీంతో శామీర్‌పేట మండలంలోని ట్రస్మా మండల, జిల్లా కమిటీ సభ్యులు ఆయనకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.నర్సింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి కే.అనిల్‌కుమార్, కోశాధికారి కే.శ్రీకాంత్‌రెడ్డి, అధికార ప్రతినిధి చింతలరాంచందర్, కో ఆర్డినేటర్ రామ్‌రెడ్డి, అసోసియేటెడ్ ప్రెసిడెంట్‌కే.రామేశ్వర్‌రెడ్డి,జాయింట్ సెక్రటరీ సోమశేఖర్‌గౌడ్, ఉన్నారు.

సుభాష్‌చంద్రబోస్ జీవితం స్ఫూర్తిదాయకం

బోడుప్పల్, జనవరి29:సుభాష్‌చంద్రబోస్ జీవితచరిత్ర ప్రతిభారతీయునికి స్ఫూర్తిదాయకమని బీజేవైఎం రాష్ట్ర ప్రధానకార్యదర్శి సామల పవన్‌రెడ్డి అన్నారు. బుధవారం బోడుప్పల్ టిలీఫోన్ కాలనీలో బీజేవైఎం బోడుప్పల్ ప్రధాన కార్యదర్శి సత్యం, ఆర్ఎస్ఎస్ కార్యనిర్వాహక్ సత్తయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సుభాష్‌చంద్రబోస్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఆర్మీజవాన్లను సన్మానించారు. కార్యక్రమంలో స్థానికులు, అభిమానులు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్ల చేస్తున్న సేవలు అమూల్యమైనవి

పీర్జాదిగూడ, జనవరి29: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిదిలోని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ప్రతినిధుల ఆధ్వర్యంలో బుధవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ మేయర్ వెంకట్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్లను సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ కార్పొరేషన్ అభివృద్ధిలో సీనియర్ సిటిజన్ల చేస్తున్న సేవలు, సూచనలు అమూల్యమైనవని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ ప్రతినిధులు ఉన్నారు.

ఉరేసుకొని గృహిణి ఆత్మహత్య

చర్లపల్లి: ఓగృహిణి ఉరేసుకొనిఆత్మహత్య చేసుకున్న ఘటన కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. చర్లపల్లి డివిజన్ కుషాయిగూడ నాగార్జుననగర్‌లో నివాసముండే నాగన్నోళ్ల నాగిరెడ్డి తన భార్య లక్ష్మి(44)తన ఇద్దరు పిల్లలతో కలిసి నివా సం ఉంటున్నాడు. లక్ష్మి గత నాలుగు సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతుండటంతో పలు దవాఖాల చుట్టూ తిరిగినా ఫలి తం లేదు. లక్ష్మి బుధవారం ఉదయం ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకోవడంతో కుటుంబ సభ్యు లు గమనించి వెంటనే మెరుగైన వైద్యం కోసం ఓ ప్రైవేట్ వైద్యశాలకు తరలించగా పరీక్షించిన వైద్యులు లక్ష్మి మృతి చెందినట్లు ప్రకటించారు.పోలీసులు మృతదేహాన్ని పోస్టుమా ర్టంనిమిత్తం దవాఖానకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రోత్సహించాలి

విద్యార్థులకు కల్పిస్తున్న వసతులను పరిశీలిస్తున్న కలెక్టర్ గౌతం

శామీర్‌పేట, జనవరి 29: చదువుతో పాటు క్రీడలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ గౌతం సూచించారు. తూంకుంట మున్సిపల్ పరిధిలోని తెలంగాణ క్రీడా పాఠశాలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్కూల్‌లో ఎంత మంది విద్యార్థులు ఉన్నారని, వారికి విద్యతో పాటు క్రీడలను ఏవిధంగా నేర్పిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలలో విద్యార్థుల తరగతి గదులు, క్రీడల ప్రాక్టీస్ హాల్‌ను, గ్రౌండ్స్, డైనింగ్‌హాల్‌లను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి గోపాల్‌రావు, స్కూల్ ప్రిన్సిపాల్ ప్రకాశ్, మెడికల్ ఆఫీసర్ ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

ఉప్పల్ డిగ్రీ కళాశాలకు స్థలం మంజూరు

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి కృతజ్ఞతలు తెలిపి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఉప్పల్ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, బీఆర్ఎస్ నాయకులు

కాప్రా, జనవరి 29: ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంత స్థలం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని స్థలం మంజూరు చేయించాలని కోరిన వెంటనే ఆయన మంత్రి డి.శ్రీధర్‌బాబును కలిసి డిగ్రీకళాశాలకు స్థలం మంజూరు చేయాలన్న విజ్ఞప్తికి స్పందించిన స్థలం మంజూరుకు సంబంధించిన ఉత్తర్వులను మంత్రి జారీ చేయడంతో కళాశాల యాజమాన్యం,బీఆర్ఎస్ ప్రతినిధులు బుధవారం ఉప్పల్ ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.. ఏఎస్ రావునగర్ డివిజన్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ్‌కుమార్ అధ్వర్యంలో అధ్యాపక బృందం డాక్టర్ రవి ప్రసాద్ (వైస్ ప్రిన్సిపాల్), డాక్టర్ తిరుపతి, గీత, బీఆర్ఎస్ నాయకులు గంధం నాగేశ్వరరావు, అన్యబాలకృష్ణ, మహేష్‌గౌడ్, నవీన్‌గౌడ్, కిశోర్ తదితరులు ఎమ్మెల్యేను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

కాలభైరవ ఆలయంలో ఎమ్మెల్యే అమావాస్య పూజలు

ఉప్పల్, జనవరి 29 : ఉప్పల్ భగాయత్‌లోని కాలభైరవ ఆలయంలో బుధవారం అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈమేరకు ఆలయానికి భారీగా భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరైనారు. అనంతరం కాలభైరవుడికి పూజలు చేశారు. నియోజకవర్గ ప్రజలకు కాలభైరవుడి ఆశీస్సులు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌పార్టీ నాయకులు జెట్ట కిశోర్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్‌శాఖ లైన్‌మెన్‌పై హత్యాయత్నం

మల్కాజిగిరి, జనవరి 29: బిద్యుత్ బిల్లు కట్టమని చెప్పిన ఓ జూనియర్ లైన్‌మెన్‌పై హత్యాయత్నం జరిగిన సంఘటన మల్కాజిగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ కథనం ప్రకారం.. మౌలాలి విద్యుత్ సెక్షన్‌లో సురేశ్ జూనియర్ లైన్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. డాక్టర్ కృష్ణానగర్ కాలనీలో ఎంఏ.రహీం ఇంటికి వచ్చిన రూ.1585 విద్యుత్ బిల్లు చెల్లించాల్సి ఉన్నది. ఇదే విషయాన్ని జూనియర్ లైన్‌మన్ సురేశ్ అక్కడికి వెళ్లి రెండు నెలల బకాయి బిల్లును చెల్లించమని, అదే ఇంట్లో అద్దెకు ఉంటున్న ఇర్ఫాన్ అనే వ్యక్తికి చెప్పాడు. ఇర్ఫాన్ విద్యుత్ బకాయి విద్యుత్ బిల్లు చెల్లించకపోవడంతో సోమవారం జూనియర్ లైన్‌మెన్ విద్యుత్ సరఫరాను కట్ చేశాడు. విషయం తెలుసుకున్న ఇర్ఫాన్ లైన్‌మెన్ సురేశ్‌పై దాడి చేసి హత్యాయత్నం చేయడంతోపాటు అతడి బైన్‌ను ధ్వంసం చేశాడు. విషయం తెలుసుకున్న ఏఏఈ వెంకట్ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

చెరువులో పడి ఒకరి మృతి

మేడ్చల్, జనవరి 29: చెరువులో పడి ఓ వ్యక్తి మృతి చెంది సంఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం... నగరంలోని మల్కాజిగిరిలో నివాసం ఉండే కిరణ్(40), తన స్నేహితుడు నవీన్‌తో కలిసి బుధవారం డబిల్‌పూర్‌కు వచ్చాడు. డబిల్‌పూర్ గ్రామ పెద్ద చెరువులో స్నానం చేయాలని నిర్ణయించుకున్నారు. కిరణ్ చెరువులో బట్టలు పిండుకొని, స్నానానికి దిగాడు. ఈత కొట్టిన కొద్ది సేపటికే నీటిలో మునిగిపోయాడు. ఒడ్డుపై ఉన్న స్నేహితుడు ఈ విషయాన్ని గుర్తించే లోపే కిరణ్ నీటిలో మునిగిపోయాడు. అయితే కిరణ్‌కు ఈత కొట్టడం వచ్చినప్పటికీ మూర్ఛ వ్యాధితో బాధపడుతున్నాడని, ఈత కొడుతున్నప్పుడు మూర్ఛతో నీటి మునిగి ఉండొచ్చని వెంట వచ్చిన స్నేహితుడు నవీన్ తెలిపాడు. పోలీసులు కేసు నమోదు చేశారు.

మహిళల భద్రతకే షీ టీమ్స్

లక్